ట్రాఫిక్ సూపర్‌వైజర్లకు అభినందనలు

పీలేరు రూరల్ : గత నెలలో జరిగిన కలికిరి యల్లమ్మ జాతరలో స్వచ్ఛందంగా పాల్గొన్న ట్రాఫిక్ సూపర్‌వైజర్లకు ఆర్టీసీ ఆర్‌ఎం రాము అభినందనలు తెలిపారు. బుధవారం పీలేరు డిపో కార్యాలయంలో సూపర్‌వైజర్లను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే పీలేరు డిపో నుంచి బదిలీ అయిన కె.కె. నాయుడును సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో డీఎం కుమార్, అసోసియేషన్ నాయకులు పి.ఎస్.ఎం. రాజు, హెచ్.ఎం. బాబు, జి.ఎస్. రామయ్య, జి. మల్లికార్జున పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

గుర్రంకొండ: తరిగొండగ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి హుండీ ద్వారా రూ. 7,10,390 ఆదాయం చేకూరింది. బుధవారం స్థానిక ఆలయంలో టీటీడీ అధికారుల ఆధ్వర్యంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. మూడు నెలలకు సంబంధించి ఈ మొత్తం ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

మరోసారి ఫ్రీహోల్డ్ వెరిఫికేషన్

బి.కొత్తకోట: మండలంలోని పట్టాలు పొంది 20 ఏళ్లు దాటిన డీకేటీ భూములకు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఫ్రీహోల్డ్ కల్పిస్తూ చర్యలు తీసుకుంది. దీనిపై భూముల రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయి. ఈ భూములపై ప్రభుత్వం పరిశీలన చేపట్టగా మళ్లీ కొత్తగా పరిశీలన చేయాలని కొత్తగా సూచించింది. మరికొన్ని నిబంధనలు చేర్చింది. దీనితో మండలంలో పూర్తి కావచ్చిన పరిశీలన కార్యక్రమం మళ్లీ మొదటికి వచ్చింది. కొత్తగా మళ్లీ భూముల పరిశీలన చేపట్టేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధం అవుతున్నారు.

మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

పీలేరు : మండలంలోని వేపులబైలు పంచాయతీ గాయంవారిపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు భవనం వెంకటరమణారెడ్డి తల్లి గాయం రంగమ్మ మృతి చెందారు. బుధవారం పీలేరు, మదనపల్లె మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, దేశాయ్ తిప్పారెడ్డి గాయంవారిపల్లెకు చేరుకు రంగమ్మ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గాయం కిషోర్‌కుమార్‌రెడ్డి, గాయం భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, రమేష్‌రెడ్డి, హబీబ్‌బాషా, నారే వెంకటరమణారెడ్డి, చక్రధర్, ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు.

దంపతుల ఆత్మహత్య కలకలం

– కౌన్సెలింగ్ ఇచ్చి పంపిన సీఐ, తహసీల్దారు

కలికిరి: కుటుంబ ఆర్థిక సమస్యలు, భూ సమస్య దీర్ఘకాలికంగా పరిష్కారం కాలేదనే బాధతో తాము ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఓ యువకుడు, ఆమె భార్య మీడియా, పోలీసులకు సమాచారమిచ్చారు. అప్రమత్తమైన పోలీసులు వారి లోకేషన్ ఆధారంగా కలికిరి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నట్లు గుర్తించారు. తహసీల్దారు మహేశ్వరి బాయి సిబ్బందితో కలిసి వెతికి రైల్వే ట్రాక్‌పై ఉన్నట్లు గుర్తించారు. వారిని పట్టుకుని స్థానిక తహసీల్దారు కార్యాలయానికి తరలించి విచారించారు. కలికిరి రెవెన్యూ గ్రామ పరిధిలో తమ పిత్రార్జిత ఆస్తి దక్కకుండా చేస్తున్నారని, ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేక ఆత్మహత్యకు పాల్పడ్డామని వారు వాపోయారు. దీంతో సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి, తహసీల్దారు మహేశ్వరిబాయి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ

కలికిరి: ఉపాధ్యాయుడు ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు... కలికిరి పట్టణంలో నివాసముంటున్న ఉపాధ్యాయుడు రామాంజులు చెన్నగొట్టిగల్లు మండలంలో విధులు నిర్వహిస్తున్నాడు. తన భార్య కడపలో పుట్టినింటిలో ఉండటంతో శనివారం సాయంత్రం ఇంటికి తాళం వేసి కడపకు వెళ్లాడు. మంగళవారం సాయంత్రం ఇంటి ముందు గేటు తాళం కట్ చేసి ఉండటం గమనించిన పక్కింటి వాళ్లు రామాంజులుకు సమాచారం ఇచ్చారు. ఇంటికి చేరుకుని చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మట్టి గణపతిని పూజిద్దాం

- మట్టి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు
- పర్యావరణ హితానికి విద్యార్థుల కృషి అమోఘం
- ఎకోమదనపల్లెకు మద్దతుగా మట్టి ప్రతిమల తయారీ



మట్టి వినాయకుని ప్రతిమలను చూపుతున్న విద్యార్థులు

మదనపల్లె సిటీ: పర్యావరణ హితంగా జీవిద్దాం... సుందర మదనపల్లెను ఏకో మదనపల్లెగా తీర్చిదిద్దుదాం అని అంటూ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థులు పిలుపునిచ్చారు. వినాయకచవితి ఉత్సవాల నేపథ్యంలో విద్యార్థినుల చేతులతో మట్టి గణపతి ప్రతిమలను తయారు చేసి శభాష్ అనిపించుకున్నారు. ఏకో ఫ్రెండ్లీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థులు మట్టి ప్రతిమల తయారీకి పూనుకున్నారు. మట్టి ప్రతిమలను పూజిద్దాం... ఏకో మదనపల్లెను జయప్రదం చేయద్దాం అంటూ తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలను, ప్లకార్డులతో ప్రదర్శన చేసి అందరిని ఆకట్టుకున్నారు. పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను పూజించాం టూ ప్లకార్డులు ప్రదర్శించారు.

ప్రతిమల తయారీపై శిక్షణ

మట్టి వినాయక ప్రతిమల తయారీపై విద్యార్థులకు అధ్యాపకులు అవగాహన కల్పించారు. విద్యార్థులతో మట్టి ప్రతిమ తయారీలో మెలకువలు నేర్పించారు. అనంతరం విద్యార్థులు మట్టి వినాయకుని విగ్రహాలు తయారు చేశారు.

రసాయన రంగులు వద్దు

విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అనే విష తుల్యమైన రసాయనిక రంగుల వాడకం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. అటువంటి రంగుల్లో జిప్సం, సల్ఫర్, పాస్పరస్, మెగ్నీషియం వంటి సమస్త జీవరాశులకు నష్టం చేసే రసాయనాలున్నాయి. అలాంటి వాటితో తయారు చేసిన ప్రతిమలు వాడవద్దని, పర్యావరణ హితానికి దోహదపడే మట్టి వినాయక ప్రతిమలే ముద్దు అనే నినాదంతో విద్యార్థుల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి, ఏకోఫ్రెండ్లీ క్లబ్ కన్వీనర్ కుసుమప్రియ, అధ్యాపకులు సూర్యశేఖరరెడ్డి, మోహన్‌వల్లి,విష్ణుప్రియ, జ్యోతి, నమ్రత, హాజీరాఖానం తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారును వినియోగంలోకి తీసుకొద్దాం

– జిల్లా మార్కెటింగ్‌శాఖ ఏడీ త్యాగరాజు


మాట్లాడుతున్న మార్కెటింగ్‌శాఖ ఏడీ త్యాగరాజు

మదనపల్లె : పట్టణంలోని రాజీవ్ రైతుబజార్‌ను పూర్తి వినియోగంలోకి తీసుకువచ్చి పునఃప్రారంభించేందుకు రైతులు, ఎఫ్‌పీఓలు, పూల,పండ్ల వ్యాపారస్తులు సహకరించాలని జిల్లా మార్కెటింగ్‌శాఖ ఏడీ త్యాగరాజు కోరారు. బుధవారం పట్టణంలోని సంతగేటు సమీపంలో రైతులు, వ్యాపారస్తులు, వినియోగదారులు, ఎఫ్‌పీఓ సభ్యులతో సమావేశం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్ర, ఫిషరీష్ ఆఫీసర్ సుస్మిత, ప్రకృతివనం ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెటింగ్‌శాఖ ఏడీ త్యాగరాజు మాట్లాడుతూ...ఆగస్టు 27న జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశాల మేరకు రైతుబజార్‌ను తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణం నడిబొడ్డున అన్ని వసతులతో కోట్లాదిరూపాయలు వెచ్చించి రైతు బజార్ నిర్మించడం జరిగిందన్నారు. సుమారుగా 34 దుకాణ సముదాయాలు రైతుబజార్‌లో అందుబాటులో ఉన్నాయని, వారపుసంత రైతుబజార్‌కు ఆనుకుని ఉండటం కలిసివచ్చే అంశమన్నారు. ఆకుకూరలు, కాయగూరలు, ఉద్యానపంటలు, పండ్లు పండించే రైతులు తమ ఉత్పత్తులను ఇక్కడకు తీసుకువచ్చి ఎలాంటి కమీషన్లు, గేటు చెల్లించకుండా అమ్ముకోవచ్చన్నారు. కూరగాయలు, పండ్లతో పాటుగా చేపలు, పూలు, పాలు తదితర ఉత్పత్తుల విక్రయదారులు స్టాల్స్ ఏర్పాటుచేసేందుకు ముందుకు వస్తే కావాల్సిన సహకారం అందిస్తామన్నారు. ఎకార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్ర, ఫిషరీష్ ఆఫీసర్ సుస్మిత, మార్కెట్ కమిటీ సెక్రటరీ అభిలాష్, హార్టికల్చర్ ఆఫీసర్ ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి, ప్రకృతివనం ప్రసాద్, మున్సిపల్ ఆర్వో నాగేశ్వరరావ పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా నిలుద్దాం

– ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె : నాలుగురోజులుగా కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన విజయవాడ వరద బాధితులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో వరద బాధితుల సహాయార్థం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ బాధితులకు అండగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం వరదబాధితులను ఆదుకునేందుకు శాయశక్తులా పనిచేస్తోందని, ప్రజలు సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇందుకు తనవంతుగా రూ.2లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. ఎమ్మెల్యే ప్రకటించిన వెంటనే టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరో రూ.4లక్షలు విరాళాన్ని ప్రకటించడంతో అక్కడికక్కడే రూ.6లక్షలు సేకరించారు. విజయవాడలోని వరదబాధితుల సహాయకచర్యల్లో పాల్గొనేందుకు మున్సిపాలిటీ తరపున కమిషనర్ కే.ప్రమీల, ఇంజనీరింగ్, శానిటరీ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులను పంపామని, సేవ చేసేందుకు ఎవరైనా ముందుకువస్తే విజయవాడ పంపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నాయకులు నాదెళ్లవిద్యాసాగర్, ఆర్.గుర్రప్పనాయుడు, సంగంశ్రీనివాసులు, ఆర్.నవీన్, గంగారపు ఫణికర్, బాబ్జీ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం

–సీఐ రాజారెడ్డి

బి.కొత్తకోట: నేరాలను అరికట్టడం, గుర్తు తెలియని వాహనాల ప్రమాదాల్లో మరణాలు సంభవించినప్పుడు దర్యాప్తునకు ఇబ్బంది లేకుండా బి.కొత్తకోట నగర పంచాయతీ, మండలంలో పలుచోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక సీఐ కే.రాజారెడ్డి చెప్పారు. బుధవారం ఆయన సీహెచ్‌సీ ఆస్పత్రి వైద్యులతో భద్రతపరమైన అంశాలపై సమావేశమై చర్చించారు. రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్యసేవలను మెడికల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, వైద్యులు ఆరీఫుల్లా సీఐకి వివరించారు. కలకత్తా ఘటనతో ఎస్పీ ఆదేశాలతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఏదైనా ఘటన జరిగే పరిస్థితులు, అనుమానాస్పద పరిస్థితులపై తక్షణమే సమాచారం ఇవ్వాలని కోరారు. వైద్యులు, సిబ్బంది, రోగుల భద్రత మా బాధ్యతని సీఐ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమవారం రాత్రి అమరనారాయణపురం వద్ద వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరు దుర్మరణం చెందిన ఘటనపై దర్యాప్తుకు ఇబ్బంది కలిగిందన్నారు. నేరాలకు పాల్పడిన వారిని గుర్తించేలా బి.కొత్తకోట పట్టణంలోని నాలుగు మార్గాల్లో, సీసీకెమరాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

విద్యార్థులమని నమ్మించి.. డ్రైవర్ హత్య

– అదృశ్య కేసు నాలుగు రోజుల్లో ఛేదించిన కలకడ సీఐ, ఎస్‌ఐ

కలకడ: జీవనోపాధి కోసం కారు డ్రైవర్‌గా వెళ్లిన వ్యక్తిని సుఫారీ ఇచ్చి దారుణంగా హత్య చేయించిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అదృశ్య కేసు నమోదు చేయగా.. విచారించిన పోలీసులు హత్యగా నిర్ధారించి నిందితులను అరెస్టు చేశారు. కలకడ సీఐ గురునాథ్, ఎస్‌ఐ రామాంజనేయులు కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా కలకడ మండలం తిప్పిగారిపల్లెకు చెందిన భోజనపు సాంబశివ కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. మదనపల్లెకు చెందిన రెడ్డెప్ప తన భార్య సోదరుడు, బావమరిది అయిన సాంబశివకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాడని రెడ్డెప్ప కుమార్తె భర్త, అల్లుడు అయిన జగదీష్ భావించాడు. ఇది సహించలేక కొంత కాలంగా సాంబశిపై జగదీష్ కక్ష పెంచుకున్నాడు. సాంబశివను ఎలాగైనా చంపేయాలని భావించి అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండలం బాలపురంవాండ్లపల్లె గ్రామానికి చెందిన గోటూరు ఆంజనేయులు (ఆంజి)కు రూ.6 లక్షల సుఫారీ ఇస్తానని చెప్పి సాంబశివను హత్య చేయాలని చెప్పాడు. ఆంజనేయులు మరో ముగ్గురిని కలుపుకొని సాంబశివ వద్దకు వచ్చారు. తాము మిట్స్ కళాశాల విద్యార్థులమని..మురుదేశ్వరస్వామి ఆలయానికి వెళ్లాలని కారు అద్దెకు కావాలని అడిగారు. అనంతరం సాంబశివ అద్దెకు తీసుకుని వెళ్లారు. కలకడకు 800 కిలోమీటర్ల దూరంలోని కర్ణాటక రాష్ట్రం ఉత్తర కన్నడ జిల్లా, హోన్నవర తాలూకా శరావతి వ్యాలీ వద్ద సాంబశివను కర్రలు, రాళ్లతో కొట్టి చంపేశారు.

భర్త కనిపించలేదని ఫిర్యాదు

తన భర్త ఇంటికి తిరిగి రాకపోవడంతో సాంబశివ భార్య నాగరాణి కలకడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జిల్లా పోలీస్ అధికారి సూచన మేరకు కలకడ, వాల్మీకిపురం సీఐలు గురునాథ్, ప్రసాద్‌బాబు, ఎస్‌ఐలు బి.రామాంజనేయులు(కలకడ), రహీముల్లా(కెవిపల్లె), కలకడ, కెవిపల్లె, వాల్మీకిపురం పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి గాలించారు. సెల్‌ఫోన్ నెట్‌వర్క్ ఆధారంగా సాంబ శివ ఆచూకీ తెలుసుకున్నారు. విచారించి మిగిలిన నిందితులను అరెస్టు చేశారు. నిందితులను వాల్మీకిపురం కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ, ఎస్‌ఐలు తెలిపారు.

మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

మదనపల్లె : పొలం బడి కార్యక్రమంలో భాగంగా రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు (గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్)పై శిక్షణ ఇవ్వడంతో పాటు అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రానాయక్ తెలిపారు. మండలంలోని కోళ్లబైలు గ్రామం మేకలవారిపల్లెలో ఐఎన్‌డీ-జీఏపీ పొలంబడి నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ మాట్లాడుతూ..మెరుగైన వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన వేరుశనగ పంటను ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ చేయించడం జరుగుతుందన్నారు.

గుర్రంకొండ: పంటసాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్ అన్నారు. బుధవారం గుర్రంకొండలో ఆయన పర్యటించారు. ఆర్బీకే సిబ్బంది చేపట్టిన ఈ- క్రాప్ నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.

కురబలకోట: జిల్లాలో పారదర్శకంగా ఈ క్రాప్ నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్ సూచించారు. బుధవారం ఆయన కురబలకోటలో ఈ- క్రాప్ నమోదును స్వయంగా పరిశీలించారు. సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

పెద్దతిప్పసముద్రం: పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఎంపీడీఓ కేఎన్ బాలాజీ స్పష్టం చేశారు. బుధవారం ఆయన మండలంలోని మూడు గ్రామ పంచాయతీల్లో పర్యటించి ఆయా గ్రామాల కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లను వెంట బెట్టుకుని అసంపూర్తిగా ఉన్న గృహాలను పరిశీలించారు.

పారదర్శకంగా ఓటరు సర్వే

పీలేరురూరల్ : ప్రత్యేక ఓటర్ల సవరణ 2025 ఓటరు జాబితాపై ఇంటింట సర్వేని పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్‌ఓ ఎస్.రమా అన్నారు. బుధవారం స్థానిక సీఎల్‌ఆర్‌సీ కార్యాయలంలో పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకుని ఫారం 7, ఫారం 8ను త్వరగా పూర్తి చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారు చేయాలన్నారు.

క్రికెట్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

వాల్మీకిపురం: క్రికెట్‌లో ప్రతి క్రీడాకారుడు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక జీవీఎస్‌సీఎస్ క్రికెట్ గ్రౌండ్‌లో మదనపల్లి డివిజన్ అండర్-14 జిల్లా ప్రాబబుల్స్ ట్రయిల్స్ క్రికెట్ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మూడు రోజులు పాటు వాల్మీకిపురంలో జరిగే మ్యాచ్ గ్రోతింగ్ మ్యాచ్ అని, స్కోరు వికెట్స్‌పై క్రీడాకారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.

పచ్చదనం పెంపుదలలో భాగస్వాములు కావాలి

మదనపల్లె : పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని చంద్రాకాలనీ డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా మొక్కలు నాటి నీళ్లు పోశారు.

రోడ్డు ప్రమాదంలో యవకుడి మృతి

పీలేరు రూరల్: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కలకడకు చెందిన జాహిద్ హుస్సేన్ (28), సుహైల్(23) పీలేరు నుంచి ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. చిత్తూరు జిల్లా ఎస్‌ఆర్‌పురం మండలం ఎగువ ముద్దగుబ్బకు చెందిన అబ్దుల్(24) మరో ద్విచక్ర వాహనంలో కలకడ వైపు నుంచి పీలేరుకు వస్తున్నారు. పీలేరు మండలం కావలిపల్లె పంచాయతీ పొంతల చెరువు క్రాస్ వద్దకు రాగానే ఇరు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. జాహిద్ హుస్సేన్, సుహైల్‌ను మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలో జాహిద్ హుస్సేన్ మృతిచెందాడు. అబ్దుల్ చికిత్స పొందుతున్నారు. ఎస్‌ఐ బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పెద్దతిప్పసముద్రం: మండలంలోని కాట్నగల్లు హరిజనవాడకు చెందిన నక్కల నరసింహులు(45) ఇంట్లో ఎవరూ లేని సమయంలో బుధవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడు గత కొన్నేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతుండటంతో పాటు కుటుంబ సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు వివరించారు. మృతుడి భార్య మాలతీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నరసింహుడు పేర్కొన్నారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం

పీలేరు : మానవ మనుగడకు మొక్కలే ఆధారమని ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, ఏపీడీ నందకుమార్‌రెడ్డి అన్నారు. వనం - మనం కార్యక్రమంలో భాగంగా బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

294 యూనిట్ల రక్తం సేకరణతో ప్రథమస్థానం

మదనపల్లె : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదిన సందర్భంగా మదనపల్లె డివిజన్‌లో పలుచోట్ల నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో 294 యూనిట్లు రక్తం సేకరించి, రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచినట్లు రక్తనిధి కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరావతి తెలిపారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... సెప్టెంబర్ 2వ తేదీన మదనపల్లె, బి.కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు, కలికిరి తదితర ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించామన్నారు. రక్తదాన శిబిరాల్లో మదనపల్లె యూనిట్ ప్రథమస్థానంలో నిలిచిందన్నారు.

కారు ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

కురబలకోట: కారు ఢీకొని ఆటో డ్రైవర్ ఆకస్మికంగా మృతి చెందిన విచారకర సంఘటన బుధవారం మండలంలోని అమ్మచెరువు మిట్ట వద్ద చోటు చేసుకుంది. ముదివేడు పోలీసుల కథనం మేరకు.. తంబళ్లపల్లె మండలం గోపిదిన్నెకు చెందిన మారెప్ప (55) మదనపల్లె పట్టణం అమ్మచెరువు మిట్ట వద్ద నున్న ఏపీ గోడౌన్ వద్ద కొన్నేళ్లుగా కాపురం ఉంటున్నాడు. ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. బుధవారం అమ్మచెరువు మిట్ట వద్ద ఆటో నడుపుతూ వెళుతుండగా వెనుక వచ్చిన కారు ఢీకొంది. ఇతను అక్కడికక్కడే మృతి చెందాడు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పీలేరు : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ అన్నారు. బుధవారం రామానాయక్ తాండాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 18 మందికి వివిధ తేలిక పాటి చిరువ్యాధులకు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పత్రికా ప్రకటన

చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, 102 రు రామిరెడ్డిగారిపల్లి పోస్ట్, కురవపల్లి నందు కాపురం వుండు మరియు తాత్కాలికంగా తెలంగాణా రాష్ట్రం, మేడ్చల్ జిల్లా, KPHP Colony Hindu Fortune Feilds నందు వుండు మా కక్షిదారు తరఫున యావన్మందికి తెలియపరచడం ఏమనగా మా కక్షిదారు రాజశ్రీ పీలేరు సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) నందు ఓ.ఎస్.నెం.23/2024 అను దావాను చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కురవవారిపల్లి యందు కాపురం వుండు [illegible] నాయుడు కుమారుడు [illegible], అన్నమయ్య జిల్లా పీలేరు మండలం మరియు పోస్టు కడప రోడ్ సిల్వర్ లాక్ సమీపమున కాపురం గల [illegible] కుమారుడు [illegible] భాగపరిష్కారం కొరకు దావాను దాఖలు చేసి వున్నారు, మరియు అందులోని సదరు దావా ఆస్తులను గురించి సదరు ప్రతివాదులు ఎవరితో గానీ ఎటువంటి క్రయ, విక్రయాలు మరియు లావాదేవీలు జరుపుకూడదని ఐ.ఎ.నెం.127/2024ను దాఖలు చేసి వుండగా సదరు పిటిషనులో అర్జెంటు నోటీసులు కోర్టు ద్వారా జారీ చేయబడినవి. సదరు వ్యాజ్యము 20.09.2024వ తేదీన ప్రతివాదుల హాజరు నిమిత్తం వాయిదా వేయబడి వున్నది. కావున సదరు దావాలోని ఆస్తుల గురించి ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని అట్లు జరిపిన యెడల అవి Lispendis క్రింద వచ్చునని అటువంటి లావాదేవీలకు మా కక్షిదారు బాధ్యులు కాదని తెలియజేయడమైనది.

SCHEDULE:

Annamayya District, the then Chittoor District. Kalikiri Sub-District, Kalikiri Mandal and Marrikuntapalli Revenue village. lands situated in 1. S.No. 394-1 Sircar Dry Poora Ac. 0-86 cents paiki Ac. 0-43 cents or 0-174 hectors Value of

2. S.No. 394-2 Sircar Dry poora Ac. 2-53 cents paiki Ac. 0-63 1/4 cents or 0-256 Hectors.

Bounded on **East:** Land of V.R.Veeraiah, **West:** Vendor Rudraiah's land **North:** Land of Ramanaiah, **South:** Lands of Rami Reddy and others, In these boundaries the above said land. (Document No. 1)

3. S.No. 393 Sircar Dry poora Ac. 5-90 cents paiki Ac.2-70 cents or 1-094 Hectors

4. S.No. 378-B Sircar Dry poora Ac. 1-70 cents paiki Ac. 0-85 cents or 0-344 hectors

Bounded by: **East:** Land of Kamalamma, **West:** Kalakada to Kalikiri Road, **North:** Lands of L Krishna Reddy and J. Ramanaiah, **South:** Srirami Reddy land (Document No.2)

5. S.No. 394-1 Sircar Dry poora Ac. 0-86 cents paiki Ac. 0-43 cents Or 0-174 Hectors

6. S.No. 394-2 Sircar Dry Poora Ac. 2-53 cents paiki Ac. 0-63 1/4 cents Or 0-256 Hectors

Bounded on **East:** B.R. Veeraiah land, **West:** Land of Vendor J. Rudraiah Devara, **North:** land of Ramanaiah **South:** Lands of Srirami Reddy and Mallikarjuna Reddy (Document No. 3)

7. S.No. 393 Sircar Dry poora Ac. 5-90 cents paiki Ac.2-70 cents or 1-094 Hectors

8. S.No. 378-B Sircar Dry poora Ac. 1-70 cents paiki Ac. 0-85 cents 0-344 hectors

Bounded by **East:** Land of Kamalamma, **West:** Kalakada to Kalikiri Road, **North:** Lands of L Krishna Reddy and J. Ramanaiah **South:** Srirami Reddy land (document No.4)

9. S.No. 403/B2 Sircar Dry poora Ac. 42-00 cents paiki Ac. 0-42 cents or 0-340 Hectors

Bounded **East:** Land of Ramanaiah, **West:** Kalikiri - Kalakada Road, **North:** Land of Y. Mallikarjuna Reddy, **South:** Mee swantha Jameenu (Document No.5)

10. S.No. 394-2 Sircar poora Ac. 2-53 cents paiki Ac. 0-84 cents or

Bounded by **East & South:** B.V.Veeeraiah Land, **West:** Naa Swantha Jasmeenu, **North:** Nee swantha jameenu (document No.6)

11. S.No. 403/B2 Sircar Dry poora Ac. 42-00 cents paiki Ac. 1-92 cents or 0-786 Hectors

Bounded **East:** Land of L. Ramanarayana Reddy & M. Subba Reddy, **West:** Land of Y. Mallikarjuna Reddy, **North:** Land of S. Reddeppa Reddy, **South:** Naa swantha Jameenu (Document No.7)

12. S.No. 393 Dry Poora Ac. 5-90 cents paiki Ac. 0-50 cents or 0.202 hectors

13. S.No. 394 Dry poora Ac. 1.13 cents paiki Ac. 0-80 cents or 0-324 hectors

Bounded on **North & West:** Valligatla Reddeppa land, **South:** Srirami reddi land, **East:** Land of Sanku Gangaiah (Document No. 8)

VALLEPU CHINNA REDDEPPA, B.A.B.L.,
Advocate, Srinivasa Nagar, Piler-517214. Cell: 9440540769